భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

19, మార్చి 2026, గురువారం | భారత్ సమాచార్

# ఎంపీ రవిచంద్ర సహాయంతో సొంతగడ్డకు చేరిన శ్వేత పార్థివదేహం



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** ఇనుగుర్తికి చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహకారంతో గుండెపోటుతో అమెరికాలో కన్నుమూసిన శ్వేత పార్థివదేహం సొంత గడ్డ హనుమకొండకు చేరింది. వివరాల్లోకి వెళితే హన్మకొండ వికాస్ నగర్ నివాసి, ఏన్ఐటీ రిటైర్డ్ ప్రొ.కే.లక్మారెడ్డి-వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె శ్వేత ఇటీవల అమెరికాలో అకాల మరణం చెందారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె ఆ తర్వాత భర్త సురేష్ రెడ్డి, ఇద్దరు పిల్లలతో కలిసి కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు. భార్యాభర్తలందరు కూడా సాఫ్ట్వేర్ ఉద్యోగులు, శ్వేత గుండెపోటుకు గురై ఈనెల 8వతేదీన అకాల మృత్యువునకు లోనయ్యారు. ఆమె పార్థివదేహాన్ని సొంతగడ్డకు రప్పించేందుకు గాను వారి సమీప బంధువు కృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయాన్ని కోరారు. ఆ సమయాన పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి విషయాన్ని హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అమెరికాలోని భారత రాయబారి కార్యాల6య అధికారులను ఆదేశించడంతో శ్వేత మృతదేహం హన్మకొండ ఏన్జీవో కాలనీ రోడ్డులో ఉన్న నివాసానికి చేరింది. ఆమె అంతిమ సంస్కారం పద్మాక్షిగుట్ట సమీపాన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం మధ్యాహ్నం జరిగింది.

© 2026 Bharath Samachar 